వైభవంగా బోనాల ఉత్సవాలు

వనస్థలిపురం, ఆగస్టు 11 : శ్రావణమాస బోనాల ఉత్సవాలు ఆదివారం వైభవంగా జరిగాయి. హస్తినాపురంలోని దుర్గా పోచమ్మ ఆలయం, బీఎన్‌రెడ్డినగర్ డివిజన్‌లోని భవానీ ఎన్‌క్లేవ్ కాలనీలోని పోచమ్మ దేవాలయంలో ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉత్సవాలకు బీఎన్‌రెడ్డినగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి హాజరై అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బోనాలు మన ప్రాచీన సంస్కృతి అన్నారు. ప్రజలంతా సంతోషంగా జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విష్ణువర్ధన్‌రెడ్డి, భరత్, చిన్నాయాదవ్, కౌశిక్, భార్గవ్‌తేజ, అనిల్ పాల్గొన్నారు.

హస్తినాపురంలో బోనాలతో వస్తున్న మహిళలు, చిత్రంలో కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి

సైదాబాద్ సాయిరాంకాలనీలో..

సైదాబాద్, ఆగస్టు 11 : సైదాబాద్ సాయిరాంకాలనీలోని బంగారు మైసమ్మ ఆలయంలో ఆదివారం బోనాల ఉత్సవాలు వైభవంగా జరిగాయి. ఉదయం నుంచే భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించడానికి పెద్ద ఎత్తున తరలివచ్చారు. మహిళలు బోనాలతో తరలిరావడంతోపాటు, బోనాల ఉత్సవాల ఫలహార బండ్ల ఊరేగింపు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఘటాల ఊరేగింపులో పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలు, తీన్మార్ స్టెప్పులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. బంగారు మైసమ్మ ఆలయంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దేవిప్రసాద్, లక్ష్మణ్‌సింగ్ ఠాకూర్‌లు పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బంగారు మైసమ్మ ఆలయ నిర్వాహకులు రమణాకర్, పరమేశ్ ముదిరాజ్, శంకర్, ప్రకాశ్, తదితరులు పాల్గొన్నారు.

కర్మన్‌ఘాట్‌లో..

చంపాపేట, ఆగస్టు 11: చంపాపేట డివిజన్, కర్మన్‌ఘాట్ క్రాంతి క్లబ్ ఆవరణలోని శ్రీ నల్లపోచమ్మ అమ్మవారి నూతన ఆలయ వ్యవస్థాపక చైర్మన్ ఎరుకల విశ్వనాథ్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం బోనాల ఉత్సవాలను అంగరంగా వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో వచ్చి అమ్మవారికి బోనాలు సమర్పించారు. ముఖ్య అతిథిగా కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ స్వామి ఆలయ చైర్మన్ నల్ల రఘుమారెడ్డి హాజరై అమ్మవారికి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు చేగోని మల్లేశ్‌గౌడ్, జగదీశ్‌గౌడ్, కొండ యాదగిరి, గ్యారల శ్రీకాంత్ గౌడ్, కర్మన్‌ఘాట్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కర్మన్‌ఘాట్ క్రాంతి క్లబ్ ఆవరణలోని నల్లపోచమ్మ అమ్మవారి ఆలయం వద్ద భక్తుల సందడి

కర్మన్‌ఘాట్ మాధవనగర్ కాలనీలో బోనంతో వస్తున్న యువతి


సాయిరాంకాలనీలోని బంగారుమైసమ్మ ఆలయంలో బీఆర్ఎస్ నేత దేవిప్రసాద్,తదితరులు

లింగోజిగూడ డివిజన్ పరిధిలో బోనాల సందర్భంగా అమ్మవారి పూజలో కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్‌రెడ్డి, తదితరులు

ఆకట్టుకున్న కూచిపూడి నృత్యప్రదర్శన

నృత్య దీక్షాలయం ఏడవ వార్షికోత్సవాలను పురస్కరించుకొని ఆదివారం రవీంద్రభారతిలోని మెయిన్‌హాల్‌లో కూచిపూడి నృత్య ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాట్య గురువు డాక్టర్ పి.రమాదేవి, డాక్టర్ అనుపమ కైలాస్ విచ్చేశారు. నృత్య దీక్షాలయం సాంస్కృతిక సంస్థ విద్యార్థినులచే కూచిపూడి నృత్యాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.

మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

కార్పొరేటర్‌కు సమస్యలను వివరిస్తున్న ఇంజినీర్స్ కాలనీ సంక్షేమ సంఘం నాయకులు

వనస్థలిపురం, ఆగస్టు 11 : కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ అన్నారు. విశ్వేశ్వరయ్య ఇంజినీర్స్ కాలనీ సంక్షేమ సంఘం నాయకులు ఆదివారం కార్పొరేటర్‌ను కలిశారు. కాలనీలో నెలకొన్న సమస్యలను ఆమెకు వివరించి.. నిధులు మంజూరు చేయించాలని కోరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ప్రాధాన్యతాక్రమంలో పనులు చేపడుతున్నామన్నారు. ప్రజాధనం వృథా కాకుండా అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఇంజినీర్స్ కాలనీలో ఉన్న సమస్యలపై త్వరలోనే అధికారులకు ప్రతిపాదనలు పంపుతామన్నారు. నిధులు మంజూరు చేయించి పనులు చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

వష్టి కథా సంపుటి పరిచయం

ముషీరాబాద్, ఆగస్టు 11: విమల సాహితీ సమితి ఆధ్వర్యంలో సిటీ కల్చరల్ సెంటర్‌లో ప్రముఖ రచయిత్రి శైలజా మిత్ర రచించిన జన్మంచడమే కవిత్వం, వష్టి కథా సంపుటి పరిచయ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ ఆర్. దేవణ్ణ పాల్గొని పుస్తక సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జెల్లి విద్యాధర్,, బిక్కి కృష్ణ, ప్రొఫెసర్ జీవీ రత్నాకర్, సరికొండ నరసింహ రాజు, మంజుల సూర్య, డాక్టర్ రాధా, శైలజా మిత్రా పాల్గొన్నారు.

కందుకూరులో మాట్లాతున్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టాలి

మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

కందుకూరు, ఆగస్టు 11 : రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మండల పరిధిలోని గూడూరు గ్రామంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ బలోపేతం కోసం నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని కోరారు. పార్టీని పూర్వవైభవంలోకి తీసుకురావడానికి కష్టపడి పని చేయాలని కోరారు. పార్టీ కోసం పనిచేసినవారి సేవలను గుర్తిస్తామని తెలిపారు. పార్టీకి ఉజ్వల భవిష్యత్ ఉందని పేర్కొన్నారు. తిరిగి పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టాలని సూచించారు. ప్రభుత్వ పాలనపై దృష్టి పెట్టాలని, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సురుసాని సురేందర్ రెడ్డి, శ్రీనివాస్, జంగయ్య, యూత్ నాయకులు బొక్క దీక్షిత్‌రెడ్డి, బర్కం వెంకటేశ్, ఉమాకాంత్‌రెడ్డి, అలీ, జంగయ్య, బలరాం, రామక్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.

మలక్‌పేటలో హర్ ఘర్ తిరంగా బైక్ ర్యాలీ

సైదాబాద్, ఆగస్టు 11 : ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేయడమే లక్ష్యంగా మలక్‌పేట బీజేవైఎం ఆధ్వర్యంలో ఆదివారం హర్ ఘర్ త్రివర్ణ బైక్ ర్యాలీ నిర్వహించారు. సైదాబాద్ డివిజన్ పరిధిలోని కల్యాణ్‌నగర్ చింతచెట్టు నుంచి ప్రారంభమైన బైక్ ర్యాలీని భాగ్యనగర్ జిల్లా అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆజాది కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో ఈ నెల 13 నుంచి 15 వరకు ప్రతి ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగరవేయడానికి క్షేత్రస్థాయిలో ప్రజల్లో అవగాహన కల్పించడానికి ఈ బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నామని తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనడంతో పాటు ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలని, అందరికి జాతీయ జెండాలను తమ కార్యకర్తలు ఇంటింటికి తిరిగి అందజేస్తారన్నారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, దేశాన్ని శక్తివంతమైన దేశంగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. మలక్‌పేట నియోజవర్గ వ్యాప్తంగా నిర్వహించిన బైక్‌ర్యాలీలో నియోజకవర్గ బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమస్యలను త్వరితగతిన పూర్తి చేస్తాం : ఎంపీ


సాయినగర్‌కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ ఈటల

మన్సూరాబాద్, ఆగస్టు 11: ప్రభుత్వంపై ఆధారపడకుండా తమసొంత నిధులతో కాలనీవాసులు కమ్యూనిటీ హాల్‌ను నిర్మించుకోవడం అభినందనీయమని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. నాగోల్ డివిజన్, సాయినగర్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీహాల్ భవనాన్ని ఆదివారం కార్పొరేటర్ చింతల అరుణతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సాయినగర్ కాలనీలో నెలకొన్న యూజీడీ, అంతర్గత రోడ్లు, మంచినీటి సమస్యలను త్వరితగతిన పూర్తి చేయిస్తానని హామీనిచ్చారు. కాలనీల్లో ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే .. దశలవారీగా వాటిని పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అర్బన్ బీజేపీ అధ్యక్షుడు రంగారెడ్డి, కార్పొరేటర్లు కొప్పుల నర్సింహారెడ్డి, పవన్‌కుమార్, నాయకులు చింతల సురేందర్‌యాదవ్ పాల్గొన్నారు.

శివారు కాలనీల్లో దశలవారీగా అభివృద్ధి పనులు

పవనగిరికాలనీలో సమస్యలను పరిశీలిస్తున్న కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి

మన్సూరాబాద్, ఆగస్టు 11: శివారు కాలనీల్లో దశలవారీగా అభివృద్ధి పనులు చేపట్టి ప్రజలకు పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు చేపడుతున్నట్లు మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి తెలిపారు. మన్సూరాబాద్ డివిజన్ హయత్‌నగర్ పరిధి పవనగిరికాలనీలో కాలనీ సంక్షేమ సంఘం సభ్యులతో కలిసి ఆయన ఆదివారం మార్నింగ్ వాక్ చేపట్టి ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కొప్పుల మాట్లాడుతూ.. పవనగిరికాలనీలో అసంపూర్తిగా మిగిలిన యూజీడీ, సీసీరోడ్ల పనులను పూర్తి చేయిస్తానన్నారు. కాలనీలో ప్రమాదకరంగా ఉన్న చెట్టును తొలగింపజేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పారంద సాయి, పాతూరి శ్రీధర్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గం..

వనస్థలిపురం, ఆగస్టు 11 : తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ వెల్ఫేర్ అసోసియేషన్ సర్వ సభ్య సమావేశం ఆదివారం వనస్థలిపురంలోని గాయిత్రీ భవన్‌లో జరిగింది. సమావేశంలో వచ్చే రెండు సంవత్సరాలకు నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా చింతపల్లి మంగపతిరావు, అధ్యక్షుడిగా పోచంపల్లి శ్రీధర్‌రావు, ప్రధాన కార్యదర్శిగా నందిరాజు లక్ష్మీనారాయణ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా బీఎస్ ప్రసాద్, పెళ్లూరి సత్యనారాయణ మూర్తి, పీవీఎల్ నారాయణ రావు, సహాయ కార్యదర్శులుగా సీహెచ్‌వీఆర్‌కే మూర్తి, శ్రీధర్, జీఏవీ ప్రసాద్, సీతారామశర్మ, కోశాధికారిగా మూర్తి వాసుదేవ రావు, సంఘటనా కార్యదర్శిగా పోగుల రాంబాబులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా మరో 56 మంది ఎన్నికయ్యారు. ఇంటర్నల్ ఆడిటర్‌గా యజ్ఞ భగవాన్‌ను నూతన కమిటీ నియమించింది.

శాంతిభద్రతల పరిరక్షణకు చర్యలు

మలక్‌పేట సీఐ నరేశ్

మలక్‌పేట, ఆగస్టు 11 : సంఘ విద్రోహ చర్యలకు పాల్పడేవారు, శాంతి భద్రతలకు భంగం కలిగించేవారు ఎంతటి వారైనా ఉపేక్షించేదిలేదని మలక్‌పేట నూతన ఇన్‌స్పెక్టర్ పిడమర్తి నరేశ్ హెచ్చరించారు. నిన్నటివరకు మలక్‌పేట ఇన్‌స్పెక్టర్‌గా పనిచేసిన శ్రీనివాస్ బదిలీపై సీసీఎస్‌కు వెళ్లగా, ఆయన స్థానంలో సైఫాబాద్ పీఎస్‌లో డీఐగా పనిచేసిన నరేశ్ ఇక్కడికి వచ్చారు. ఆదివారం బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పీఎస్‌కు వచ్చే బాధితులకు న్యాయం చేకూరుస్తూనే నేరస్థుల పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని అన్నా రు. పీఎస్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు తగిన చర్యలు తీసుకుంటానని అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాలు పాటిస్తూనే నేరాల కట్టడికి చర్యలు తీసుకుంటానని అన్నారు.

గ్రంథాలయాల్లో ఖాళీలు భర్తీ చేయాలి

సుల్తాన్‌బజార్,ఆగస్టు 11 : 35 సంవత్సరాలుగా పౌర గ్రంథాలయాలలో ఎటువంటి ఉద్యోగ నియామకాలు జరుగలేదని, ప్రస్తుత జాబ్ క్యాలెండర్‌లో ఖాళీలను భర్తీ చేయాలని తెలంగాణ లైబ్రరీ స్టూడెంట్స్ అసోసియేషన్, లైబ్రరీ సైన్స్ నిరుద్యోగ అభ్యర్థులు ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. ఆదివారం అప్జల్‌గంజ్‌లోని రాష్ట్ర, కేంద్ర గ్రంథాలయం ఆవరణలో రిటైర్డ్ ఐఏఎస్ ఆకునూరి మురళిని తెలంగాణ లైబ్రరీ స్టూడెంట్ అసోసియేషన్ ప్రతినిధులు ఆకుల సాయిలు, భార్గవ్, రమేశ్, శంకర్, సత్యనారాయణ కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. 35 సంవత్సరాల నుంచి పౌర గ్రంథాలయాలలో ఉద్యోగ నియామకాలు జరుగలేదని ఉద్యోగ ఖాళీలను 800-1000 పోస్టులకి తగ్గకుండా నోటిఫికేషన్ జారీ చేసే విధంగా సహాయ సహకారాలను అందించాలని మురళిని కోరారు. స్పందించిన మురళి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఉద్యోగ నోటిఫికేషన్‌లు ఇచ్చే విధంగా కృషి చేస్తానని అన్నారని విద్యార్థులు తెలిపారు.


చింతల్ బస్తీలో బంజారా తీజ్ ఉత్సవాల్లో కార్పొరేటర్ శ్వేత, తదితరులు

ఘనంగా తీజ్ ఉత్సవాలు

సైదాబాద్, ఆగస్టు 11 : ఐఎస్ సదన్ డివిజన్ పరిధిలోని నీలం రాజశేఖర్‌రెడ్డి నగర్ (చింతల్ బస్తీ)లో ఆదివారం నిర్వహించిన బంజారా తీజ్ ఉత్సవాల పూజా కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ జంగం శ్వేత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు వారి జీవన విధానానికి ప్రతి రూపం తీజ్ ఉత్సవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ జిల్లా ఉపాధ్యక్షులు జంగం మధుకర్ రెడ్డి, రాఘుపతి నాయక్, సోమ్లా నాయక్, దేవ్‌సింగ్ నాయక్, లచ్చురాంనాయక్, బాలు నాయక్, దేవిలాల్, శేఖర్, మహేశ్, నాగరాజ్, వినోద్, రవి, తదితరులు పాల్గొన్నారు.

పురస్కారాలు ప్రదానం

ముషీరాబాద్ : పింగళి వెంకయ్య కళాసమితి ఆధ్వర్యంలో ఆదివారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో పింగళి వెంకయ్య జయంతి వేడుకలు జరిగాయి. ముఖ్య అతిథిగా విశ్రాంత న్యాయమూర్తి బూర్గుల మధుసూదన్ పాల్గొని స్వాతంత్ర్య సమరయోధులకు పురస్కారాలు అందజేశారు. సంస్థ నిర్వాహకులు డాక్టర్ రంజిత్‌కుమార్, మూస ఆలీఖాన్, బ్రహ్మానందం, చందు ఆంజనేయులు, బిక్కు నాథ్ నాయక్, గుర్రపు విజయ్‌కుమార్, హంసవేణి, సాయిలక్ష్మి, భరణి కాంతి, పావని, కనకరత్నం, సంధ్యరాణి, కాశీనాథ్, వెంకన్న, రమేశ్, లక్ష్మీనంద పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సంగీత విభావరి

చిక్కడపల్లి, ఆగస్టు11 : గంగోత్రి కల్చరల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సీల్‌వెల్ కార్పొరేషన్ సౌజన్యంతో ఆదివారం ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని సిటీ కల్చరల్ సెంటర్ హాల్‌లో నిర్వహించిన సంగీత విభావరి ఆకట్టుకుంది. గాయకులు సుజాత, దేవాన్షీ , పసుల లక్ష్మణ్, కడలి సురేశ్ తదితరులు పాటలు పాడి అలరించారు. సంస్థ ప్రధాన కార్యదర్శి పారిజాత, వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రవీణ్‌లు గాయకులను సన్మానించారు.

రైల్లో దొంగతనం

కాచిగూడ : మైసూర్‌రైల్లో దొంగతనం జరిగింది. కాచిగూడ రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప వివరాల ప్రకారం.. గాంధీనగర్‌కు చెందిన భాస్కర్‌రావు భార్య రత్నకుమారి మైసూర్‌రైల్లో కాచిగూడకు ఆదివారం వచ్చారు. తన బ్యాగును చూసుకునేసరికి 13 తులాల బంగారు ఆభరణాలు, ఖరీదైన ఫోన్ కనిపించలేదు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

చికిత్స పొందుతూ మహిళ..

అబిడ్స్: గుర్తుతెలియని మహిళ చికిత్స పొందుతూ మృతిచెందింది. అబిడ్స్ ఎస్ఐ గౌరేందర్‌గౌడ్ కథనం ప్రకారం.. 60 ఏండ్ల యాచకురాలు 10న బగ్గీఖానలో అప స్మారకస్థితిలో పడి ఉండగా పెట్రోలింగ్ పోలీసులు ఉస్మానియాకు తరలించారు. 11 న తెల్లవారు జామున చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.

కరాటే, కుంపో ఓపెన్ చాంపియన్ క్యాండర్ షేస్ చిన్నారులు

కల్వకుర్తి పట్టణంలో ఆదివారం జరిగిన 2వ జాతీయస్థాయి కరాటే, కుంపో ఓపెన్ చాంపియన్‌షిప్-2024లో క్యాండర్ షేస్ హైదరాబాద్ చిన్నారులు ఓవరాల్ చాంపియన్‌షిప్ సాధించారు. దాదాపు 1000 మంది పోటీ పడిన ఈ పోటీల్లో కరాటే మాస్టర్ వెంకటేశ్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన 28 మంది క్యాండర్ షేస్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. విక్టరీ షోడే కాస్ అసోసియేషన్ డూ ఇండియా ఆధ్వర్యంలో ఈ పోటీలు జరిగాయి.

గంగపుత్రుల సంక్షేమానికి కృషి

అంబర్‌పేట, ఆగస్టు 11 : బాగ్‌అంబర్‌పేట డివిజన్ బతుకమ్మకుంటలో నూతనంగా నిర్మించిన అంబర్‌పేట గంగపుత్ర సంఘం భవనాన్ని ఆదివారం ప్రారంభించారు. దీనికి కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డి, మాజీ కార్పొరేటర్ కె.పద్మావతిడీపీరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా సంఘం కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు పి. రామస్వామి, చంద్రయ్య సభ్యులు పాల్గొన్నారు.

గోల్కొండ : అంబర్‌పేట నియోజకవర్గంలోని గంగపుత్రుల సంక్షేమానికి తనవంతు కృషి చేస్తున్నాని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నా రు. ఆదివారం గోల్కొండ డివిజన్ గంగానగర్‌లో కొత్తగా నిర్మించిన మండేపల్లి గంగపుత్ర సంఘం కమ్యూనిటీహాల్ భవనాన్ని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్, కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్ తో కలసి ప్రారంభించారు. కాశీరాం, శ్రీనివాస్,యాదగిరి పాల్గొన్నారు.

ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలి..

ఉచిత వైద్య శిబిరంలో గుండె సంబంధింత వ్యాధులపై అవగాహన కల్పిస్తున్న హనుమంత్‌రెడ్డి , తదితరులు

ఆర్కేపురం, ఆగస్టు 11 : ప్రజలు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని కేర్ హాస్పిటల్ సీనియర్ కార్డియాలజిస్ట్ డా.మల్‌రెడ్డి హనుమంత్‌రెడ్డి అన్నారు. శ్రీ రామకృష్ణాపురం ఇన్‌కం ట్యాక్స్ సొసైటీ ఆధ్వర్యంలో బంజారాహిల్స్ కేర్ హాస్పిటల్ సౌజన్యంతో గత రెండు రోజులుగా నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఆదివారం 120 మంది వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా కార్డియాలజిస్ట్ హనుమంత్‌రెడ్డి గుండె సంబంధింత వ్యాధులపై అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ..ప్రతి రోజు వ్యాయామం చేయడంతో పాటు పౌష్టికమైన ఆహారం తీసుకోవడం పట్ల ఎలాంటి రోగాలు దరిచేరవని పేర్కొన్నారు. కాలనీ ప్రజల సౌకర్యార్థం కోసం ఏర్పాటు చేస్తున్న ఇలాంటి వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కేర్ హాస్పిటల్ మేనేజర్ నాగరాజ్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు చిలుక ఉపేందర్‌రెడ్డి, కాలనీ సొసైటీ ప్రతినిధులు రమేశ్‌బాబు, రాజశ్రీరామారావు, వెంకటేశ్వర్లు, అన్నపూర్ణ, విజయలక్ష్మి, మునిపల్లె శ్రీనివాస్, భగత్ పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE ADDL. SENIOR CIVIL JUDGE :: MEDCHAL AT MEDCHAL
MEDCHAL MALKAJGIRI DISTRICT
I.A. NO. 248 OF 2024
AND
I.A. NO. 249 OF 2024
IN
O.S. NO. 129 OF 2024
BETWEEN:
GULAM ASGHAR HUSSAIN KHAN & OTHERS
...PETITIONERS/PLAINTIFFS
AND
1. MOHAMMED ABDUL HAFEEZ & 25 OTHERS
...RESPONDENTS/DEFENDANTS
To
1.D. JOGI REDDY, S/o. not known, aged about 70 years, occupation: Business;
2. SMT. D. HEMALATHA W/o. D.V.N. Reddy, aged about 65 years, occupation: Household;
3.D. VENKATA NARSIMHA REDDY, S/o. not known, aged about 70 years, occupation: Business;
All Nos.19 to 21 R/o. H.No.16-11-2/1/3, Saleem Nagar Colony, Malakpet, Hyderabad.
Respondents/Defendants No.19, 20 & 21
Please take notice that the above named petitioners/ plaintiffs filed a suit for partition, separate possession, declaration and perpetual injunction in respect of Agricultural lands bearing Survey Nos.110, admeasuring about 0-19 guntas, 111 admeasuring about 0-08 guntas, 112 admeasuring about 0-27 guntas, 113 admeasuring about 1-19 guntas, 114 admeasuring about 2-00 guntas, 115 admeasuring about 0-16 guntas, 116 admeasuring about 1-18 guntas, 117 admeasuring about 0-05 guntas, 126 admeasuring about 0-12 guntas, 127 admeasuring about 0-09 guntas & 156 admeasuring about 2-21 guntas, **totally** admeasuring about Acres 10-34 guntas, situated at Shamirpet Village and Mandal, Medchal-Malkajgiri District, Telangana.
The above I.As as well as suit posted on 20.08.2024 for your appearance. The Hon'ble Court directed all of you to appear before the Court on 20.08.2024 at 10.30am personally or through pleader by way of substitute service of summons of publication. Failing which the matter will be decided as per law.
//BY THE ORDER OF THE COURT\\
M/s. NASEERUDDIN AHMED MD.
M. Shiiva Kumar & Associates, Advocates
Counsel for Petitioners/Plaintiffs
Having Office at # 1-8-161/7, Prenderghast Road, Paradise, Secunderabad – 500 003.
Mobile : 988 540 9686,
8341 870 918, 984 984 1623